

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

No: KNL/3`78(D)/2026`2028

మహానందీశ్వరుని సేవలో ఎంపీ పూజలు



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 183 పేజీలు - 08 వెల - 05/-

బుధవారం 01-07-2026

## వికసిత భారత్ లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర




2లో

● వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని రాష్ట్రపతి పిలుపు ● కేంద్రీయ గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో ప్రసంగం ● పట్టభద్రుల్లో 40 శాతం, స్వర్ణ పతక విజేతల్లో 70 శాతం అమ్మాయిలేనని హర్షం ● ఆధునిక సాంకేతికతతో గిరిజన సంస్కృతికి పునరుజ్జీవం తీసుకురావాలని సూచన

వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో దేశ యువతదే కీలక పాత్ర అని... విద్య, సాధికారతే వారి ప్రధాన ఆయుధాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే

## సీఎంను కలిసిన ఏపీ జ్యుడిషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్

**జ్యుడిషియల్ జిల్లాల పునర్విభజన, కొత్త కోర్టుల ఏర్పాటుకు వినతి**



అమరావతి, జూన్ 30: జిల్లాల పునర్విభజన తర్వాత తలెత్తిన సాంకేతిక పరమైన ఇబ్బందులను పరిష్కరించాలని, జ్యుడిషియల్ జిల్లాల పునర్విభజన, కొత్త కోర్టులను ఏర్పాటు చేయాలని ఏపీ జ్యుడిషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు క్యాంపు కార్యాలయంలో ఏపీ జ్యుడిషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సీఎంను కలిసి వివిధ అంశాలను వివరించారు. జ్యుడిషియల్ అధికారుల సమస్యలు, సంక్షేమం సహా అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. మిగతాది 2లో


## ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్

**-ఖనిజాలకు విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి**



● మినరల్ వెల్త్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై అధ్యయనం ● టెక్నాలజీ వినియోగంతో కట్టుదిట్టంగా ఉచిత ఇసుక తవ్వకాల పర్యవేక్షణ ● గనుల శాఖపై సమీక్ష లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, జూన్ 30 రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విలువైన ఖనిజ నిల్వల్ని గుర్తించేలా మినరల్ మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్రిటికల్ మినరల్స్, బల్క్ మినరల్స్‌తో పాటు విలువైన లోహాలు లభ్యం అయ్యే ప్రాంతాల మ్యాపింగ్ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెలికి తీసే ఖనిజాలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ ప్రక్రియను నిర్వహించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదకు సంబంధించి మార్కెట్ క్యాపిటలైజేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీ ద్వారా విలువైన ఖనిజాల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు అవకాశం ఉందన్నారు. దీనిపై నిపుణులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యూమినా లాంటి వివిధ ఖనిజాలకు విలువ జోడింపు ప్రక్రియ ద్వారా గరిష్టంగా రెవెన్యూను ఆర్జించేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఖనిజ ఆదాయం కారణంగానే రెవెన్యూ మిగతా 2లో



## హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ విస్తరించండి.. సునీల్ మిట్టల్‌కు సీఎం ఆహ్వానం

● సీఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ ● హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ విస్తరణకు ఆహ్వానం ● డిజిటల్, క్లౌడ్, ఏఐ రంగాలపై దృష్టి పెట్టాలని సూచన ● తెలంగాణ పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా వివరణ ● యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రస్తావన ● ఐటీఐలు, పాలిటెక్నిక్‌ల ఆధునికీకరణపై చర్చ



తెలంగాణలో డిజిటల్ రంగంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని భారతి ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధ రంగాల్లో కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో రేవంత్ రెడ్డిని మంగళవారం సునీల్ భారతి మిట్టల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడులకు అనుకూలంగా తీసుకొచ్చిన సంస్కరణలపై సీఎం వివరించారు. మిగతాది 2లో

## కర్ణాటకలో ప్రత్యేక ఓటరు సవరణ ప్రారంభం

● ఓటు హక్కు కోల్పోవద్దని డీకే శివకుమార్ సూచన ● ఓటు లేకపోతే పథకాలపై ప్రభావం ఉంటుందని హెచ్చరిక ● కర్ణాటకలో మంగళవారం నుంచి ప్రత్యేక ఓటరు సవరణ ప్రారంభం ● జులై 29 వరకు ఇంటింటి సర్వే ● అక్టోబర్ 7న తుది ఓటరు జాబితా విడుదల

మిగతాది 2లో



## మంగళగిరిలో ఏపీఎల్ 2026 ఫైనల్ సందడి

● మంగళగిరిలో వైభవంగా ఏపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్

● భీమవరం బుల్స్, సింహాద్రి వైజాగ్ లయన్స్ మధ్య టైటిల్ పోరు

● ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి నారా లోకేశ్

● స్టేడియం వాతావరణం అద్భుతమంటూ లోకేశ్ ట్వీట్



2

ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఏపీఎల్ (ఆంధ్రా ప్రీమియర్ లీగ్) 2026 ఫైనల్ మ్యాచ్

## తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు

● సిగాచి పరిశ్రమలో 54 మంది కార్మికులు సజీవదహనమైన ఘటనను గుర్తు చేసుకున్న హరీశ్ ● 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నా రేవంత్ రెడ్డి రాలేదని విమర్శ ● మృతి చెందిన కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దని వ్యాఖ్య



తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో కూలి కోసం వలస వచ్చిన 54 మంది పేద కార్మికులు సజీవదహనమైన ఘోర ఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ వైఫల్యం, సిగాచి యాజమాన్య మిగతాది 2లో

## ప్రజల కష్టాలు తీర్చే పవర్ హౌస్‌లా పంచాయతీరాజ్ వ్యవస్థ మారాలి

● గత ప్రభుత్వ విజన్ లేని పాలన వల్లే పంచాయతీలు దెబ్బ తిన్నాయి ● గత రెండేళ్లలో గ్రామ పంచాయతీల ఖాతాల్లోకి నేరుగా రూ.4,200 కోట్లు బదిలీ ● వ్యవస్థలు బలంగా నడవాలంటే ఉద్యోగుల పాత్రే కీలకం ● ప్రభుత్వ అదనపు కార్యదర్శి శ్రీ కె. వెంకటకృష్ణ పదవీ విరమణ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్




2లో

'పంచాయతీరాజ్ వ్యవస్థ కేవలం పిటీషన్లు తీసుకొని వాటిని పైకి నెట్టేసే వ్యవస్థలా కాకుండా... ప్రజల కష్టాలు తీర్చే పవర్‌హౌస్ లా మారాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సరైన ప్రణాళికలు, విజన్ లేకపోవడం వల్లే గ్రామ పంచాయతీలు తమ పూర్తి సామర్థ్యాన్ని కోల్పోయి నిర్వీర్యమయ్యాయని, స్థానిక సంస్థల నిధులను దారి మళ్లించడం, గ్రామ సభలను నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామీణ స్వపరిపాలన వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లోపాలను సరిదిద్ది, ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలను మళ్లీ పూర్వవైభవానికి తీసుకురావడానికి గట్టి పట్టుదలతో పని చేస్తుందని స్పష్టం చేశారు. గడిచిన రెండేళ్ల కాలంలో రూ.4200 కోట్ల నిధులను నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాలకు బదిలీ చేశామని తెలిపారు

## భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి.. తెలంగాణలో సర్వర్లు డౌన్!

**స్తంభించిన స్లాట్ బుకింగ్, చలాన్, ఈ-కేవైసీ సేవలు**

- రెండు రోజులుగా పనిచేయని సర్వర్లు!
- కార్యాలయాల వద్ద ప్రజలు పడిగాపులు
- సర్వర్ల పునరుద్ధరణకు సాంకేతిక బృందం కసరత్తు




తెలంగాణ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు స్తంభించిపోయాయి. సాంకేతిక లోపాలతో ప్రధాన సర్వర్లు గత రెండు రోజులుగా పనిచేయడంలేదని తెలుస్తోంది. భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సర్వర్లు పనిచేయకపోవడంతో కొత్త స్లాట్ బుకింగ్‌లు, చలాన్ చెల్లింపులు, ఈ-కేవైసీ వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. మిగతాది 2లో

# తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు: హరీశ్ రావు

పర్యవేక్షణ వైఫల్యం, సిగాచి యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. ఘటన జరిగిన రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ఉన్నా 20 కి.మీ దూరంలోని ఘటన స్థలానికి సీఎం రేవంత్ రాకపోవడం, బాధిత కుటుంబాల కన్నీళ్లు తుడవకపోవడం హృదయవిదారకమన్నారు. విమర్శలు రావడంతో మరుసటి రోజు వచ్చారని విమర్శించారు.
రేవంత్ రెడ్డి మృతదేహాల సాక్షిగా ప్రతి కుటుంబానికి రూ.1 కోటి ఇస్తానని ప్రకటించినా, ప్రభుత్వం తరపున కేవలం రూ.1 లక్ష మాత్రమే ఇచ్చింది. కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్, వైద్య ఖర్చులను కూడా పరిహారంలో చేర్చి మోసం చేశారని ఆరోపించారు. డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పడం, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, క్షతగాత్రులకు సహాయం చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఈ ఘటన సామూహిక హత్య అని, 818 ల్లాకి అనుమతి తీసుకుని 1777 ల్లా నడపడం, సేఫ్టీ గార్డ్స్, ఫైర్ చీూజ, డస్ట్ కంట్రోల్ వ్యవస్థ లేకపోవడం వంటి నిర్లక్ష్యాలు విచారణలో తేలాయన్నారు. ప్రభుత్వం యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం, ఎండీని అరెస్టు చేసి వెంటనే బెయిల్‌పై విడుదల చేయడం లోపాయికారీ ఒప్పందాన్ని సూచిస్తుందని విమర్శించారు. సిగాచి డైరెక్టర్ల ఆస్తులను అటాచ్ చేసి కోటి రూపాయల పరిహారం తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. "మాట తప్పడం మీకు అలవాటే కానీ, ప్రాణాలు కోల్పోయిన పేద కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దు" అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

# కర్ణాటకలో ప్రత్యేక ఓటరు సవరణ ప్రారంభం

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియపై కర్ణాటక సీఎం డి.కె.శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 'సర్' ప్రారంభమైన సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని ప్రజలను కోరారు. ఓటు హక్కు కోల్పోతే భవిష్యత్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా కోల్పోయే పరిస్థితి రావచ్చని హెచ్చరించారు. కర్ణాటకలో మంగళవారం నుంచి సర్ ప్రారంభమైంది. జులై 29 వరకు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించే ప్రక్రియ కొనసాగనుంది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ "ఓటు హక్కు అంటే జీవించే హక్కు" అని వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్‌లో 'సర్' ఆధారంగా అర్హత లేని రేషన్ కార్డుదారులను తొలగించే చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఇదే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. అందుకే ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ఈ ప్రక్రియను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని నిర్ణయించింది. దీన్ని ఆన్‌లైన్‌తో పాటు సేవా కేంద్రాల ద్వారా కూడా పొందే అవకాశం కల్పించింది. ఓటరు వివరాల ధ్రువీకరణలో ఇది నివాస ఆధారంగా ఉపయోగపడనుంది. ఈ దశలో ఎలాంటి పత్రాలు తీసుకోబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఫారం పూర్తిగా నింపి సంతకం చేసి అధికారులకు అందజేయాలని ఓటర్లను కోరింది. మొత్తం ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే జరుగుతుందని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని అధికారులు తెలిపారు. ఆగస్టు 5న ముసాయిదా ఓటరు జాబితా విడుదల కానుంది. సెప్టెంబర్ 4 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 7న ప్రకటించనున్నారు.

# ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్

జోడింపు ప్రక్రియ ద్వారా గరిష్టంగా రెవెన్యూను ఆర్జించేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఖనిజ ఆదాయం కారణంగానే రెవెన్యూ మిగులు సాధించాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖనిజాల వ్యాల్యూ అడిషన్ కు సంబంధించి విస్తృతంగా చర్చించి ఓ ప్రత్యేక విధానం తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. రాష్ట్రంలోనే ఈ ఖనిజాల విలువ జోడింపు ప్రక్రియ జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ, ఒడిశా, కేరళ లాంటి రాష్ట్రాల్లో లభ్యమయ్యే అత్యంత విలువైన రేర్ ఎర్త్ మినరల్స్‌పై క్లస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ లాంటి హై వాల్యూ మినరల్స్ నిల్వలు ఏమేరకు ఉన్నాయన్న దానిని గుర్తించాలన్నారు. ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్ సహా విలువైన లోహాలను తయారు చేసేందుకు రేర్ ఎర్త్ మినరల్స్ వెలికితీత జరగాలన్నారు. ప్రత్యేకమైన పరికరాల తయారీకి కీలకమైన ఈ లోహాలు అణు ఇంధనం సహా వ్యూహాత్మకంగా దేశానికి కూడా అత్యంత కీలకమని సీఎం అన్నారు. రాష్ట్రంలో జొన్నగిరి సహా చిత్తూరు జిల్లా చిగురుగుంట వద్ద కూడా బంగారం నిల్వలు ఉన్నాయని మిగతా బ్లాక్స్ పై కూడా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి గనుల శాఖకు సూచనలిచ్చారు.

**టెక్నాలజీతో ఇసుక సరఫరా కట్టుదిట్టం**

రాష్ట్రంలోని 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్ ఖనిజాలు సహా ఇతర విలువైన ఖనిజాలను గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మైనింగ్ ఆపరేషన్స్ ద్వారా రెవెన్యూలో 18 శాతం మేర వృద్ధి నమోదైనట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఖనిజ సంపద ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. ఇసుక తవ్వకాల, సరఫరా పై కూడా పూర్తి స్థాయి నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలతో పాటు శాటిలైట్ చిత్రాల ద్వారా విశ్లేషించటంతో పాటు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల కోసమే ఇసుకపై వెయ్యి కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని వదిలేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సీఎస్ సాయి ప్రసాద్, గనుల శాఖ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, పీయుష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# వికసిత భారత్ లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర

విద్య, సాధికారతే వారి ప్రధాన ఆయుధాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే మన గిరిజన సంస్కృతి, వారసత్వానికి పునరుజ్జీవం తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం నాడు విశాఖలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పట్టాలు, పతకాలు అందుకున్న విద్యార్థులకు, వారికి మార్గనిర్దేశం చేసిన అధ్యాపకులకు, ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ యూనివర్సిటీలో పట్టాలు పొందిన విద్యార్థులలో దాదాపు 40 శాతం మంది, స్వర్ణ పతకాలు సాధించిన వారిలో 70 శాతం మంది అమ్మాయిలే కావడం పట్ల ఆమె ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. ఇది మహిళా సాధికారతకు, లింగ సమానత్వం పట్ల సంస్థకున్న నిబద్ధతకు నిదర్శనమని ప్రశంసించారు. గిరిజన విశ్వవిద్యాలయాలపై ప్రత్యేక బాధ్యతలు ఉన్నాయని రాష్ట్రపతి గుర్తుచేశారు. ఈ సంస్థలు కేవలం విద్యా కేంద్రాలుగా మిగిలిపోకుండా, గిరిజన సమాజంలో ఆత్మవిశ్వాసం, నాయకత్వం, విధాన రూపకల్పనకు కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్య,




ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి, వనాధికారాల కోసం క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన బాధ్యత ఇలాంటి సంస్థలపై ఉందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో ఈ విశ్వవిద్యాలయం గిరిజన యువత సర్వతోముఖాభివృద్ధికే కాకుండా, ఈ ప్రాంత సమగ్ర వికాసానికి కూడా గణనీయమైన కృషి చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ప్రియమైన విద్యార్థులారా, ఈ స్నాతకోత్సవం మీ జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టం. ఇది సంతోషించుకునే రోజే అయినా, భవిష్యత్తుపై సంకల్పం తీసుకోవడానికి కూడా ప్రేరణనిస్తుంది. వేగంగా మారుతున్న ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే యువత నూతన నైపుణ్యాలను నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. పుస్తక పరిజ్ఞానంతో పాటు, మీ పరిసరాల నుంచి నేర్చుకుంటూ, ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. తమ సంస్కృతి, సంప్రదాయాలతో అనుబంధం కొనసాగిస్తూనే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలని అన్నారు. అటవీ ఉత్పత్తులు, హస్తకళలు, చిరుధాన్యాలు, ఔషధ మొక్కలు, ఎకో-టూరిజం, స్థానిక నైపుణ్యాలను ప్రోత్సహించేలా గిరిజన విశ్వవిద్యాలయాల్లో నూతన ఆవిష్కరణలు జరగాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ దిశగా ఉత్తరాంధ్ర గిరిజన తెగల సాధికారత కోసం ఈ వర్సిటీ 'సైన్స్ అండ్ టెక్నాలజీ హబ్'ను నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. గిరిజన సంక్షేమం, ప్రజారోగ్యం, వాతావరణ మార్పులు, ఆహార భద్రత, ఇంధన పరిరక్షణ వంటి అంశాలపై ఈ విశ్వవిద్యాలయం దృష్టి సారించిందని తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమ సమాజంతో కూడిన వికసిత భారత్ నిర్మాణంలో ఈ అంశాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ విస్తరించండి.. సునీల్ మిట్టల్‌కు సీఎం ఆహ్వానం

రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా మారుతోందని పేర్కొన్న సీఎం విద్యా రంగంలో చేపడుతున్న మార్పులను కూడా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. పారిశ్రామిక రంగ అవసరాలకు తగ్గట్టుగా యువతకు నైపుణ్యాలు అందించేందుకు ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి కూడా సునీల్ మిట్టల్‌కు వివరించారు. అలాగే ఐటీఐలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీలు) మారుస్తున్నట్లు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునికీకరిస్తున్నామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో సాంకేతిక రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఎయిర్‌టెల్ కూడా తన కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు.

## భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి.. తెలంగాణలో సర్వర్లు డౌన్!

ముందుగానే ముహూర్తాలు చూసుకుని స్లాట్‌లు బుక్ చేసుకున్న క్రయ, విక్రయదారులు సాక్షులతో కలిసి కార్యాలయాలకు చేరుకున్నా, గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత మూడు నెలల్లో సాంకేతిక సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే విషయంపై క్షేత్రస్థాయి అధికారులకు కూడా సమాచారం లేదు. వారు ప్రజలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దీంతో కార్యాలయాల వద్ద గందరగోళం నెలకొంది. సాఫ్ట్‌వేర్‌లో ఏర్పడిన సమస్యను గుర్తించి సర్వర్లను పునరుద్ధరించేందుకు రాష్ట్ర స్థాయి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని ఉన్నతాధికారులు తెలిపారు. సేవలు ఎప్పటికి పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తారనే విషయంపై మాత్రం ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# మంగళగిరిలో ఏపీఎల్ 2026 ఫైనల్ సందడి

ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఏపీఎల్ (ఆంధ్రా ప్రీమియర్ లీగ్) 2026 ఫైనల్ మ్యాచ్ మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. మంగళగిరిలోని ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఈ హోరాహోరీ పోరుకు వేదికైంది. భీమవరం బుల్స్, సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్లు టైటిల్ కోసం తలపడ్డాయి. ఈ ఫైనల్ పోరుకు రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. స్టేడియంలోని ఉత్సాహభరిత వాతావరణాన్ని చూసి ఆయన తన ఆనందాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. స్టేడియంలో తాను కూర్చున్న ఫొటోలను షేర్ చేస్తూ.. "ప్రేక్షకులు.. క్రికెట్.. ఇక్కడి వాతావరణం.. అత్యుత్తమంగా ఉన్న మంగళగిరిలో నేను" అంటూ ట్వీట్ చేశారు. లోకేశ్ రాకతో ఫైనల్ మ్యాచ్‌కు మరింత శోభ చేకూరింది. క్రికెట్ అభిమానుల కేరింతలు, హోరాహోరీగా సాగిన మ్యాచ్‌తో మంగళగిరి స్టేడియంలో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర నలుమూలల నుంచి క్రీడాభిమానులు ఈ ఫైనల్ పోరును వీక్షించేందుకు తరలివచ్చారు.

## సీఎంను కలిసిన ఏపీ జ్యూడిషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్

జ్యూడిషియల్ అధికారుల కుటుంబ సభ్యులకు క్యాష్ లెస్ వైద్య చికిత్స సౌకర్యాన్ని కల్పించటంతో పాటు సాఫ్ట్ లోన్ పరిమితిని కూడా పెంచాలని అసోసియేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కోరారు. అలాగే ఇంటి స్థలాలను కూడా కేటాయించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు తన దృష్టికి తెచ్చిన అంశాలపై సీఎం సానుకూలంగా స్పందించారు. కొత్త కోర్టుల ఏర్పాటు, జ్యూడిషియల్ జిల్లాల పునర్విభజన వంటి అంశాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ అంశాలన్నిటినీ దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని సీఎం అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఏపీ జ్యూడిషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.చక్రపాణి, ఉపాధ్యక్షులు జె. శ్రీనివాసరావు, కె.శైలజ, ప్రధాన కార్యదర్శి ఎన్.రమేష్ నాయుడు, సంయుక్త కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్, కార్యవర్గ సభ్యుల వెన్నెల, రాధారాణి ముఖ్యమంత్రిని కలిశారు.

# తిరుమలకు పోటెత్తిన భక్తులు... నిన్న శ్రీవారి హుండీకి భారీ ఆదాయం



తిరుమల శ్రీవారికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా భారీ ఆదాయం లభించింది. సోమవారం ఒక్కరోజే శ్రీవారి హుండీకి రూ.5.63 కోట్ల ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. నిన్న శ్రీవారిని మొత్తం 95,498 మంది భక్తులు దర్శించుకున్నారు. తిరుమల గిరులపై భక్తుల రద్దీ కొనసాగుతోంది. ప్రస్తుతం 21 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 10 నుంచి 12 గంటల సమయం పడుతుందని టీటీడీ తెలిపింది. వారాంతం ముగిసినా రద్దీ తగ్గకపోవడంతో కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. సోమవారం నాడు 30,231 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకున్నారు. టీటీడీ నిన్న మొత్తం 4.34 లక్షల లడ్డూ ప్రసాదాలను విక్రయించింది. అదేవిధంగా, 2.58 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించగా, 3,172 మందికి వైద్య సేవలు అందజేశారు.

# ప్రజల కష్టాలు తీర్చే పవర్ హౌస్‌లా పంచాయతీరాజ్ వ్యవస్థ మారాలి

మంగళవారం రాత్రి ప్రభుత్వ అదనపు కార్యదర్శి, ఉప ముఖ్యమంత్రి గారి ఓ.ఎస్.డి. శ్రీ కఠారి వెంకటకృష్ణ గారి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "పాలనాపరంగా నాకు పెద్దగా అనుభవం లేకపోయినా, 2 లక్షల మంది ఉద్యోగులతో కూడిన పంచాయతీరాజ్ వ్యవస్థను ఇంత విజయవంతంగా నిర్వహించడానికి శ్రీ వెంకట కృష్ణ గారే కారణం. ఆయన దగ్గర ఒక విద్యార్థిలా మారి ఎన్నో పాఠాలు నేర్చుకున్నాను. 36 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఆయనపై చిన్నపాటి మరక కూడా లేదు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు. అలాంటి వ్యక్తి రిటైర్ అయిపోతున్నారని తెలియగానే భుజం కొట్టేసినట్లు అనిపించింది. అందుకే ఆయన సేవలు మరో మూడేళ్లు కొనసాగేలా చర్యలు తీసుకున్నాం.

లిఇటువంటి అధికారుల వల్లే వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుందిలి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఎన్నో ఉన్నతమైన ప్రభుత్వ పథకాల రూపకల్పనలో ఆయన ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. కేవలం పథకాలను రూపొందించడమే కాదు... ప్రభుత్వ వ్యవస్థల నియంత్రణలో, ప్రగతిశీల అభివృద్ధిలో, అత్యుత్తమ పరిపాలనా విధానాల అమలులో ఆయన చూపిన చొరవ అసాధారణమైనది. ప్రభుత్వ రంగంలో ఆయనకున్న అపార అనుభవం, సంక్లిష్ట సమయాల్లో ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలు, చూపిన మేధస్సు నేటికీ, రేపటికీ ఎప్పటికీ ఎంతో మంది అధికారులకు, ఉద్యోగులకు ఒక దిక్సూచిలా, మార్గదర్శకంగా నిలుస్తాయి. పాలసీ మేకింగ్ నుంచి అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ వరకు.. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ నుండి బడ్జెట్ అండ్ ఫైనాన్షియల్ ప్లానింగ్ వరకు.. యాంటీ కరప్షన్ స్ట్రాటజీస్ నుంచి లీగల్ అఫైర్స్ వరకు ప్రభుత్వ యంత్రాంగంలోని ప్రతి విభాగంలోనూ ఆయన ముద్ర కనిపిస్తుంది. ఇటువంటి అధికారుల వల్లే ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో నమ్మకం రెట్టింపు అవ్వడంతో పాటు, వ్యవస్థలు బలోపేతం అవుతాయి.

**లిఉద్యోగుల మనోధైర్యం దెబ్బతిననివ్వంలి**

ప్రజలకు సేవలు సక్రమంగా అందాలన్నా, వ్యవస్థలు బలంగా నడవాలన్నా అందులో పనిచేసే ఉద్యోగులు పాత్ర కీలకం. మీ స్థాయిలో తెగని సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురండి... దానికి మనందరం కలిసి దారి వెతుకుదాం. మీరు ప్రజల కోసం ఒక అడుగు ముందుకేసి కమిట్‌మెంట్‌తో నిలబడితే... మీ కోసం నేను వంద అడుగులు వేయడానికి సిద్ధంగా ఉన్నాను.
గాలివీడులో ఎంపీడీవోపై దాడి జరిగితే నేనే స్వయంగా వెళ్లి ఆయనకు భరోసా కల్పించాను. శ్రీశైలం సమీపంలోని శిఖరం చెక్‌పోస్ట్ దగ్గర అటవీశాఖ ఉద్యోగులపై దాడి చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేశాం. బాధితులను కలిసి భరోసా కల్పించాం. విధి నిర్వహణలో భాగంగా ఉద్యోగులు ఎదుర్కొనే కేసులు త్వరగా తేలకపోవడం వల్ల అర్హులైన వారు తమకు రావలసిన పదోన్నతులను కోల్పోతున్నారు. జీవితాంతం సేవ చేసిన ఉద్యోగులకు విశ్రాంత కాలంలో అందాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుదీర్ఘ కాలంపాటు విచారణలను సాగదీయడం వల్ల ఉద్యోగులు తీవ్ర మానసిక క్షోభకు గురై, వారి మనోధైర్యం దెబ్బతింటుంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, గ్రామీణ నీటి సరఫరా శాఖల పరిధిలోని కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాము. విచారణ ప్రక్రియలను వేగంగా ముగించి, నిర్దోషులుగా తేలిన ఉద్యోగులకు తక్షణమే లబ్ధి చేకూర్చేలా చూశాము. గతంలో ప్రమోషన్ కావాలంటే పైరవీలు చేయాలి... బదిలీ కావాలంటే సిఫార్సులు పెట్టాలి. కానీ ఇప్పుడు ఆ పాత సిస్టమ్ కు ముగింపు పలికాం. ఉద్యోగుల ప్రమోషన్లు, బదిలీలు, శిక్షణ ప్రక్రియలలో పూర్తి పారదర్శకతతో వ్యవహరించాం. అలా వ్యవహరించాం కాబట్టే మునుపెన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్ శాఖలో ఏకంగా 10 వేలకు పైగా ప్రమోషన్లను అత్యంత పారదర్శకంగా కల్పించగలిగాం. పంచాయతీరాజ్ ఉద్యోగులు ఇతర ప్రభుత్వ శాఖల పనితీరును అర్థం చేసుకోవడానికి దాదాపు 24 శాఖలలో డెప్యుటేషన్ పై పనిచేసేందుకు అనుమతి ఇచ్చాం. సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, డివిజన్ స్థాయి అధికారులందరినీ ఒకే గొడుగు కిందికి తీసుకురావడానికి డీఎల్డీవో కార్యాలయాలు తీసుకొచ్చాం. కొన్ని దశాబ్దాలుగా ప్రమోషన్లకు నోచుకోని 77 మంది అధికారులకు జెడ్పీ సీఈవోలు గా ప్రమోషన్లు కల్పించాం.

లిఅందరూ ఒక టీమ్‌గా పని చేయాలిలి

ప్రభుత్వం అందిస్తున్న అండను, స్ఫూర్తిని పూర్తిగా అర్థం చేసుకుని, మీరంతా పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒక నూతన వరవడిని తీసుకురావాలి. సీఈవో నుంచి పంచాయతీ అభివృద్ధి అధికారి వరకు అందరూ ఒక టీమ్ గా పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు ప్రతి పేదవాడి ఇంటి గడప చేరతాయి. మనం చేసే ప్రతి పనిలో పారదర్శకత ఉండాలి... అప్పుడే జనం మనతో నడుస్తారు. ప్రజలు భాగస్వాములు కానిదే ఏ సమాజంలోనూ మార్పు రాదు. ప్రజల చేతులకు కేవలం డబ్బులు అందించడం కాదు... ఊరి బాధ్యతను కూడా వాళ్ల చేతుల్లో పెట్టినప్పుడే అసలైన మార్పు మొదలవుతుంది. ఆ భాగస్వామ్యమే మన పంచాయతీలకు అసలైన బలమవుతుంది. అధికారులు కూడా ప్రజలను కేవలం పథకాలు తీసుకునే 'లబ్ధిదారులు'గా కాకుండా, గ్రామాభివృద్ధిలో కీలక భాగస్వాములుగా గుర్తించినప్పుడే నిజమైన గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుంది.

లిఆక్రమణలకు గురైన భూములను కాపాడాలిలి


గత ప్రభుత్వ హయాంలో గ్రేజింగ్ ల్యాండ్స్, కమ్యూనిటీ ల్యాండ్స్, కుంటలు, ఇతర ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి. అధికారులు పూర్తి బాధ్యత తీసుకుని ఈ భూములను కాపాడాలి. వారు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, ఆక్రమణలను గుర్తించి, తగిన చర్యలు తీసుకోవడం ద్వారానే పంచాయతీ ఆస్తులకు రక్షణ లభిస్తుంది.

## యు ఎస్ ఎఫ్ ఐ బనగానపల్లి & ధోన్ నియోజకవర్గ కమిటీల ఎన్నిక.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్ర అధ్యక్షులు సి. పవన్ కుమార్ ఆదేశాలతో, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో... జిల్లా ప్రెసిడెంట్ జయసింహారెడ్డి, సెక్రెటరీ సురేందర్ నాయక్, వైస్ సెక్రెటరీ దేవానంద్ ల పర్యవేక్షణలో నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన వారు: బనగానపల్లి టౌన్ ప్రెసిడెంట్: రాఘవేంద్ర నాయక్ ధోన్ టౌన్ ప్రెసిడెంట్: ఈశ్వర్ నాయక్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బనగానపల్లి, ధోన్ నియోజకవర్గాల నూతన కమిటీ మెంబర్లు పవన్, విజయ్, సురేష్, నాగేంద్ర, సునీల్, రమేష్ పాల్గొన్నారు. విద్యార్థి లోకానికి అండగా నిలవడమే ధ్యేయంగా ఈ నూతన టీం పనిచేస్తుందని తెలిపారు . నూతన ఎన్నుకోబడిన బాధ్యులకు అభినందనలు తెలిపారు.

## ఏపీఎస్ఆర్టీసీలు అసిస్టెంట్ మేనేజర్ గా నిధులు నిర్వహిస్తూ. దాసరి కృష్ణమూర్తి సేవన్ అభినందనీయం.




పల్లె వెలుగు ప్రతినిధి, జూన్ 30, కడప జిల్లా. దాసరి కృష్ణమూర్తి సేవలు అభినందనీయం కడప ఏపీఎస్ఆర్టీసీ లో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ సోమవారం పదవి విరమణ పొందుతున్న దాసరి కృష్ణమూర్తి సేవలు అభినందనీయమని దాలియా సిమెంట్ డిప్యూటీ మేనేజర్ అకౌంట్స్ బాలాజీ, రాజంపేట ఆంధ్రజ్యోతి పిసి ఇన్చార్జి రామచంద్రయ్య, పత్తి వెంకటరమణ అన్నారు. కడప ఆర్టీసీ బస్టాండ్ సభా భవనంలో దాసరి కృష్ణమూర్తి పదవి విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టిసి అధికారులు సిబ్బంది, స్నేహితులు, బంధువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కృష్ణమూర్తి దంపతులకు శాలువాలతో సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ సర్వసాధారణం అన్నారు. కృష్ణమూర్తి నిధుల పట్ల అంకితభావ తం భావంతో పనిచేసే అధికారుల మనల్ని పొందారన్నారు.

## సింగవరంలో సిమెంట్ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 30: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. పల్లె పండుగ టు కార్యక్రమంలో భాగంగా సింగవరం గ్రామానికి ఎమ్మెల్యే బుడ్డా 20 లక్షల రూపాయల నిధులు కేటాయించారు. ఈ నిధులతో గ్రామంలోని నాగుల కట్ట జైలాంపేట బోయపేట కురువపేటలలో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే బుడ్డా ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం నాయకులు నబి రసూల్, రామసుబ్బయ్య,కలాం, మాజీ సర్పంచ్ శూలా రాణి, పంచాయతీ రాజ్ డి ఈ అయాజ్, ఏఈ వెంకట్ రాముడు, ఏపీవో డాక్టర్ వసుధారెడ్డి, ఎంపీడీవో గాయత్రి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు

## మహానందీశ్వరుని సేవలో ఎంపీ పూజలు



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభానేని బాలసౌరి పూజలు నిర్వహించారు. మంగళవారం వీరికి ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం అధికారులు శేష వస్త్రంతో సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎంపీ వెంట మండల జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పేద రోగులకు సీఎం చంద్రబాబు దేవుడిలాంటి వారు.


### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా పేద రోగులు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశ్యంతో తాము సిఫారసు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ ను వెంటనే మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద రోగులకు దేవుడిలాంటి వారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల బొమ్మలసత్రం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. కురుకుంల అది లక్ష్మి రూ. 2,13,726 లు, బుర్రరెడ్డిపల్లి, దొర్నిపాడు, కాంద్రె విజయ (మరణం) కాంద్రె రాముడు రూ. 4,07,355 గంజికుంట, మైదుకూరు. కారకుల వరుణ్ తేజ్ రూ. 20,484 లు నీలివీధి, నంద్యాల, నూకల రాఘవేంద్ర రెడ్డి రూ.96,199లు సాయిబాబా పేట, నందికొట్కూరు, అంబటి శేఖర్ రెడ్డి రూ. 92,883 లు ఈర్నపాడు, బండిఆత్మకూరు కంపమల్ల షేక్ రేష్మ రూ.55,000లు తిమ్మాపురం, మహానంది, గుర్రం రామ సుబ్బమ్మ రూ. 65,000 లు మంచాలకట్ట, గడివేముల, సయ్యద్ మీర్ ఎండీ ఇస్మాయిల్ రూ. 55,000 లు ఎన్ జి ఓ కాలనీ, నంద్యాల, పెద్దిరెడ్డి గారు హనీషా రెడ్డి రూ. 41,580 లు లక్ష్మీపురం పగిడ్యాల, షేక్ మహబూబ్ పీరా రూ.51,258లు రామతీర్థం, బనగానపల్లి, లింగాల తేజేశ్వర రెడ్డి రూ.61,709లు, రైతునగరం, నంద్యాల, బోయ మురళీ రూ. 45,795లుకోటపాడు, సిరివెళ్ల, బుషాకు భరత్ కుమార్ రెడ్డి రూ.71,900లు, కానాల, నంద్యాల, ఎస్. ప్రమీలమ్మ రూ.37,551లు, భీమవరం, నంద్యాల, పిట్టల నాగమద్దిలేట్టి (డెత్), పిట్టల జయలక్ష్మమ్మ రూ. 35,800లు తెలుగుపేట, నంద్యాల, నల్లవారి రామక్క రూ. 65,405లు కానాలపల్లి, గోస్పాడు, గండ్ల వరలక్ష్మమ్మ రూ. 1,08600 లు, వాడాల, పాములపాడు, ఇలా మొత్తం 17 మంది బాధితులకు రూ. 15,25,245 లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బాధితులకు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న భాధితులు సీఎం చంద్రబాబు నాయుడుకు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూలై 1న 113వ జయంతి వేడుకలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పిలుపు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల కబంద హస్తాల లో శతాబ్దాల తరబడి బానిసత్వంలో మగ్గిపోయిన భరతమాత ఉక్కు సంకెల్ లను తొలగించేందుకు, స్వతంత్ర సమరయోధుల్లో కర్నూలు జిల్లా నందికొట్కూరు ప్రాంతానికి చెందిన వారిలో ప్రథముడు యాలూరు స్వామి రెడ్డి నందికొట్కూరు తాలూకాలోని బీరవోలు గ్రామంలో జులై 1వ తేది 1913లో భూస్వామ్య కుటుంబంలో యాలూరు వెంకట్ రెడ్డి శేషమ్మ దంపతులకు జన్మించారు. స్వాతంత్రం దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనే వారు ఉపన్యాసాలకు 1921 నవంబర్ నెలలో వెల్స్ యువరాజు ఇండియా వచ్చారు అతని పర్యటన వ్యతిరేకంగా జిల్లా బంధు చేయగా అందులో స్వామి రెడ్డి ఉన్నారు. 1928,1929, సైమన్ కమిషన్ బహిష్కరిస్తూ కర్నూలు మున్సిపాలిటీలో తీర్మానం ఆమోదించి వాటి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టారు.

1931లో ఉప్పు సత్యాగ్రములో పాల్గొని అరెస్టుఅయినా ప్రముఖులలో స్వామిరెడ్డి గారు ఒకరు. 1932 లో నాటి కమ్యూల్ అవార్డుకు వ్యతిరేకంగా మహాత్మాగాంధీచేపట్టిన ఆమరణకి నిరాహార దీక్షకి మద్దతుగా సత్యాగ్రహం లో పాల్గొన్నారు. బ్రిటిష్ వాళ్ల వ్యతిరేకంగా అనేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని 16 నెలలు జైలు శిక్ష అనుభవించారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై 1944లో పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు.1945లో నంద్యాలలో రైతులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు.

1948లో పార్టీ నిషేధించబడినటువంటి స్వామి రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగంగా మహబూబ్ నగర్,నల్లగొండ, ఖమ్మం జిల్లాలో జరుగుతున్న పోరాటంలో పాల్గొని కాల్పులకు గురయ్యాడు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న సోమిరెడ్డి గారు స్వగ్రామానికి మారువేషంలో వచ్చి వెళ్లేవారు. తమ ఇంట్లో ఉన్న విషయాన్ని పసిగట్టిన పోలీసులు చుట్టుముట్టారు. చీర కట్టుకొని బాలింతను బయటకు పంపి ఆమె పిల్లవాడిని పాలిస్తున్నట్లు నటించి పోలీసుల బారి నుండి తప్పించుకున్నారు మరోసారి తమ బంధువుల వివాహానికి హాజరై కళ్ళముందే గొంగడి వేసుకొని పెండతట్ట నెత్తిన పెట్టుకొని వెళ్లిపోయాడు. ఆయనను పట్టుకుంటే పదివేల రూపాయలు బహుమానంగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కనపడితే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేసిన వాటిని ఏమాత్రం ఖాతరు చేయక ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన దిశాలి కామ్రేడ్ స్వామి రెడ్డి . 1952 లో జరిగిన ప్రథమ శాసనసభ ఎన్నికలలో నందికొట్కూరు నుండి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రపుల్లా రెడ్డి గెలుపు కోసం విశేష కృషి చేశారు. 1957 నుండి 1960 వరకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా స్వామి రెడ్డి పని చేశారు.

జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం నందికొట్కూరు నంద్యాల ఆదోని ఎమ్మిగనూరు పత్తికొండ డోన్ ప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చేశారు కార్మికులను కర్షికులను సంఘటిత పరిచి సమావేశ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశారు 1971లో నంద్యాల 5వ లోకసభ ఎన్నికలలో పెండ కంటి వెంకటసుబ్బయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా స్వామి రెడ్డి కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేసి వారి మధ్య హోరాహోరు పోటీ జరిగింది స్వామి రెడ్డి గెలుస్తారని అందరూ ఊహించారు. పోలింగ్ రేపటి రోజు అనగా ధన బలంతో పండగండి వెంకటసుబ్బయ్య చేతిలో స్వల్ప మెజారిటీతో ఓడిపోయి ఓటమి చూసి చూశారు. 1972వ సంవత్సరంలో ఢిల్లీలో జరిగిన స్వతంత్ర రజోత్సవాల సందర్భంగా దేశ ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా తామర పత్రాన్ని అందుకున్న జిల్లా వాసి సోమిరెడ్డి మొదటివారు .

కర్నూలు జిల్లా సిపిఐ కార్యదర్శిగా 1969 నుండి 1979 వరకు పనిచేశారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు భూస్వామి కుటుంబంలో పుట్టిన తన శేష జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసిన త్యాగజల్లుడు తాను మరణించిన తన భౌతికయాన్ని తన బంధువుల బంధువులకు అప్పచెప్పవద్దని తన మిత్రుడు నంద్యాల వాసి పుల్లోజురావు సహచరులతో అనేవారు నంద్యాలలో టీచర్ల ఇంట్లో అనారోగ్యానికి గురికాగా కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. 17: 8 :1981 స్వామిరెడ్డి గారు స్వర్గస్తులై పేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన సిద్ధాంతకర్త అమరజీవి స్వామి రెడ్డి చిరస్మరణీయులు.

## కమలాపురం మాజీ ఎమ్మెల్యే ప్రజలకు ఫ్యాక్టరీలు తెస్తే వద్దంటున్నాను.

పల్లె వెలుగు ప్రతినిధి, జూన్ 30, వైయస్సార్ కడప




జిల్లా. కడప నగరంలో సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఆయన ఫ్యాక్టరీలు తెస్తానంటే మేము వద్దంటానా, ఆయన శంకుస్థాపన చేయడమే తప్పక అని, ఎన్నడూ కూడా ప్రజలను మోసం చేసి ఓట్లు వేసుకుని గెలిచారే కానీ, న్యాయబద్ధంగా ఇప్పుడు ఓటింగ్ జరగలేదని. ఫ్యాక్టరీలు ఓపెన్ చేసి, ప్రజలకు ఉద్యోగాలు ఇస్తానంటే మేము ఎందుకు వద్దంటాం.

మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్. బి. అంజద్ భాష మాట్లాడుతూ వారు కేవలం కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు చేసింది ఏమీ లేదు. అన్ని అబద్ధాలు చెప్పి ప్రజలకు ఉద్యోగాలు ఇస్తామని. ప్రతి ఆడపడుచుకు 15000 ఇస్తామని ఇంట్లో ఎంతమంది ఆడబిడ్డలు ఉంటే అంత మందికి డబ్బు ఇస్తామని. ఇంటికి ఒకరికి ఉద్యోగం ఇస్తామని. ఎలక్షన్ సమయంలో ప్రచారం ఈరోజు ఉద్యోగం మరిచి, నిరుద్యోగులను పెంచారు, మేము ఏమన్నా మాట్లాడితే నాయకులు మీద మా కార్యకర్తల మీద కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్న ఈ కూటమి ప్రభుత్వము ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదని అన్నారు. మా జగన్ మోహన్ రెడ్డి బడి తెరవగానే పిల్లలకి, పుస్తకాలు, కూల్ బ్యాగులు, బూట్లు, మరియు డ్రెస్, అలాగా లాప్టాప్ ఇచ్చారు.

మాకు కరోనా రాకుండా ఉన్నట్టయితే. మా జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించే వారిని. అప్పుడు ఎప్పుడూ మా ముఖ్యమంత్రి గారు ఓపెన్ చేసినటువంటి ఫ్యాక్టరీని. ఈరోజు ఈ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చి ప్రారంభిస్తారట.

ప్రారంభించిన టువంటి ఫ్యాక్టరీలకి మళ్లీ శిలాఫలకాల వేయటం. ఇదంతా ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాదా అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం మాజీ ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, కడప మాజీ డిప్యూటీ సీఎం ఎస్. బి. అంజద్ భాష, పాక సురేష్, బండి నిత్యానంద రెడ్డి, పులి సునీల్ కుమార్, వైఎస్ఆర్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో 'ఎస్ఐఆర్' వేగం పెంచాలి

**● అత్యల్ప బూత్‌లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి ● ఏఈఆర్వోలు, అదనపు ఏఈఆర్వోలు, సూపర్వైజర్‌లకు ఆదేశం ● 'ఎస్ఐఆర్'పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ● కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో మరింత వేగవంతం చేయాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. మంగళవారం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఏఈఆర్వోలు, అదనపు ఏఈఆర్వోలు, సూపర్వైజర్లు, బీఎల్‌వోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. అనంతరం 177వ పోలింగ్ బూత్ పరిధిలో ఈసియం కాంపౌండ్ నందు జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఎస్ఐఆర్‌లో అత్యల్ప శాతం ఉన్న బిఎల్వోలకు ఈఆర్వో నేరుగా కాల్ చేసి, వాటికి కారణాలు తెలుసుకుని మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో పురోగతి అత్యల్పంగా ఉన్న బూత్‌లను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి బూత్‌లో అర్హులైన ఓటర్లందరికీ ఎన్యూమరేషన్



ఫారాలు అందేలా చర్యలు చేపట్టాలని, ప్రక్రియలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా పనిచేయాలని ఆదేశించారు. ఓటర్లు ఎవరు అపోహలు, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ఏ ఒక్కరి ఓటును ఎట్టిపరిస్థితుల్లోనూ తొలగించేది ఉండదన్నారు. బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి తప్పనిసరిగా కలవాలని, వారి సందేహాలను నివృత్తి చేస్తూ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతిరోజు 100 ఫారాలను పూరించి, అదే రోజు డిజిటలైజ్ ప్రక్రియలను చేపట్టాలని ఆదేశించారు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సూపర్వైజర్లు రోజువారీ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రతి ఓటర్ రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా, 2002 సంవత్సరంలో ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలు ఉంటే వాటిని సిద్ధంగా ఉంచుకోవాలని, లేకపోతే తల్లిదండ్రులు లేదా అవ్వ, తాత, నాన్నమ్మ, జేజినాన్నలలో ఎవరిదైనా ఓటు ఏ రాష్ట్రం, నియోజకవర్గం, పార్ట్ నంబర్, సీరియల్ నంబర్‌లో నమోదై ఉందో ఆ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ పై దాడి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తా

**☛రాష్ట్రంలో కురుబల ఆత్మ గౌరవాన్ని కాపాడుకుంటాను.**

**☛ఆలూరు నియోజకవర్గం పెద్దహొత్తూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ కురుబ లేపాక్షమ్మ ఆత్మహత్యాయత్నం.**

**☛పరామర్శించిన రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప**



ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం పెద్దహోతురు గ్రామంలో దాదాపు 20 సంవత్సరం నుంచి అంగన్వాడి టీచర్ గా పనిచేస్తున్న కురుబ లేపాక్షమ్మ నిన్న ఆత్మహత్య యత్నం చేసుకున్నారు. అక్కడున్న స్థానిక ప్రజలు చూసి వెంటనే ఆలూరు ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లారు అక్కడ ట్రీట్మెంట్ జరుగుతుండగా మళ్లీ రాత్రి 11 గంటలకు ఆసుపత్రికి వెళ్లి హత్య ప్రయత్నం చేసినాడు ఆ అంతకుడిని అక్కడున్న స్థానికులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కి బంధుమిత్రులను తీసుకొని ఆలూరు పోలీస్



అప్పగించారు, ఈ సంఘటన తెలుసుకున్న రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప వెంటనే స్పందించి అక్కడికి చేరుకోని లేపాక్షమ్మ ను పరామర్శించి ఈ ఆత్మహత్యకు కారణం ఏంటి అని అడిగాక ఆ గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి ఒక అంగన్వాడీ టీచర్ అని చూడకుండా అసభ్య పదాలతో దూషించి అవమాన పరచడంతో తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్న, మహిళల పట్ల గౌరవం లేకుండా పోయింది, మహిళలను అతి ఈనంగా చూస్తున్నారు, అని బాదం వ్యక్తం చేసినారు, అది విన్న చైర్మన్ లేపాక్షమ్మని మరియు స్టేషన్కు వెళ్లి ఆ వ్యక్తి పై ఎఫ్ ఐ ఆర్ చేసి చట్టపరంగా శిక్షించాలని పోలీసులకు తెలిపినారు, ఇది ఇంతటితో వదలకుండా త్వరలోనే రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్తానని తెలిపినరు కర్నూల్ జిల్లాలో రెండు నెలల నుంచి కురుబల మీద దాడుల మీద దాడులు జరుగుతున్న అధికారులు సరిగ్గా స్పందించడంలో విఫలమవుతున్నారు ఎందుకు అర్థం కావట్లేదు, ఈ విషయాలను పరిష్కారం దృష్టికి తీసుకెళ్లి కురుబల ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటామని తెలిపారు.

# ఎత్తిపోతలపై రైతుల సమావేశం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 30 : బండి ఆత్మకూరు ఎత్తిపోతల పథకం నిర్వహణపై ఆయకట్టు రైతులు మంగళవారం ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఎత్తిపోతల పథకం వద్ద వేదికగా చేసుకొని రైతులు సమావేశాన్ని నిర్వహించారు. గత కొద్దికాలం నుండి ఎత్తిపోతల పథకానికి సంబంధించి కమిటీని ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతూ ఉంది. గతంలో కొంతమందిని పథకం నిర్వహణకు అధికార పార్టీ యంత్రాంగం నియమించినప్పటికీ వారు ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఆయకట్టు పరిధిలో లేకపోవడంతో వారు అనర్హు లంటూ రైతులు వాదిస్తున్నారు. ఈ కారణంగా ఎత్తిపోతల పథకానికి నియమించిన వ్యక్తులకు అర్హత లేదంటూ రైతులు వాదిస్తున్నారు. ఇదే విషయంపై రైతులు సమావేశాన్ని నిర్వహించగా ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ఓ క్రింది స్థాయి అధికారి సమావేశంలో పాలుపంచుకున్నారు. ఎత్తిపోతల పథకం కింద 200 ఎకరాలు ఆయకట్టు భూములు ఉండగా, ఇప్పటికే చాలామంది రైతులు 30 ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారు. వారం రోజుల క్రితం డ్రె షోయింగ్ విధానంలో వరి పంటను కూడా సాగు చేశారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉండటంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని అధికారులు విషయంలో వెంటనే చర్య తీసుకొని ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించి పంటలను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎత్తిపోతల పథకం కింద దాదాపు 500 ఎకరాలు భూములు ఉన్నాయని, వాటికి లెక్కలు లేవని టెక్నికల్ అసిస్టెంట్ సాంబశివుడు అన్నట్లుగా తెలుస్తోంది. వాస్తవానికి చాలామంది రైతులు కుందూ నది ద్వారా మోటర్లు వేసుకొని పంటలను సాగు చేసుకుంటూ ఉన్నారు. కేవలం 150 ఎకరాలకు పైగా ఉన్న ఆయకట్టు రైతులు పథకం ద్వారా నీటిని వినియోగించుకుంటున్నారు. మోటార్లు వేసుకుని నీరుపాలించుకున్న రైతులు నీటి శిస్తు పన్ను చెల్లించే దశలో లేరు. అదీగాక ప్రస్తుతం ఎత్తి పోతల పథకాన్ని ప్రారంభించాలంటే, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు మోటార్ నిర్వహణకు దాదాపు 3 లక్షల రూపాయల దాకా ఖర్చు చేయాల్సి ఉంది. ఈ కారణంగా పెద్ద రైతులు ఎవరు పథకం నిర్వాహనకు ముందుకు రావడం లేదు. గతంలో ఇదే విషయంపై ఒకసారి రైతులతో ఆ శాఖ అధికారులు సమావేశం నిర్వహించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. గ్రామానికి చెందిన సుజాతమ్మ గతంలో ఎత్తిపోతల పథకాన్ని నిర్వహించారు. ప్రస్తుతం ఎత్తిపోతల పథకాన్ని నిర్వహించేందుకు అధికార పార్టీ యంత్రాంగం ఇతరులు కట్టబెట్టాలని భగీరథ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫలించడం లేదు. ఎత్తిపోతల పథకానికి సంబంధించి తాళాలను ఇవ్వాలని టెక్నికల్ అసిస్టెంట్ సాంబశివుడు సుజాత సుజాతమ్మను కోరినప్పటికీ, ఆమె మాత్రం తాళాలు ఇచ్చేందుకు సిద్ధంగా లేకపోవడం గమనార్హం. కావాలంటే తాళాలు పగలగొట్టుకొని పథకం నిర్వహించుకోమని అధికారులకు చెప్పడం జరిగింది. పథకం నిర్వహణకు ఎవరిని నియమించిన తనకు అభ్యంతరం లేదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు సహకరించాలని సుజాతమ్మ కోరినట్లు తెలుస్తోంది.

**నిర్ణయం తీసుకుంటాం ఏ ఈ నారాయణరెడ్డి**

ఎత్తిపోతల పథకానికి సంబంధించి నిర్వహణ విషయంపై చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ ఇంజనీర్ నారాయణరెడ్డి మంగళవారం రాత్రి పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం చేస్తామని నారాయణరెడ్డి పేర్కొన్నారు.

# సోమల వెంకట సుబ్బారెడ్డిని పరామర్శించిన రెడ్యం.

**సరైన వైద్య సేవలు అందించాలని డా॥సతీష్ రెడ్డిని కోరిన రెడ్యం.**



ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామానికి చెందిన మా ఆప్తుడు సోమల వెంకటసుబ్బారెడ్డి తీవ్ర అనారోగ్యంతో కడప నగరంలోని పల్స్ హాస్పటల్ లోని ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మంగళవారం సోమల వెంకటసుబ్బారెడ్డిని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సంబంధిత వైద్యుడు డా॥సతీష్ రెడ్డితో రెడ్యం చర్చించారు. పేషంట్ పరిస్థితి పూర్తిగా క్షీణించిందని, మెరుగైన వైద్యం కోసం తాను కృషి చేస్తానని డా॥సతీష్ రెడ్డి తనకు చెప్పారని రెడ్యం తెలిపారు. పేషంట్ సోమల వెంకటసుబ్బారెడ్డి త్వరిత గతిన కోలుకోవాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమల వెంకటసుబ్బారెడ్డి బంధువులతో పాటు తవ్వా సుబ్బారెడ్డి,తవ్వా చిన్న సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడమలకాల్వ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే బుడ్డా



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 30: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మించిన రోడ్డును ఎమ్మెల్యే బు డ్డా రాజశేఖర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఎస్సీ కాలనీలో స్మశాన వాటికకు సంబంధించి రోడ్డు అధ్వానంగా ఉండటంతో ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయించమని స్థానిక తెలుగుదేశం నాయకుడు ఎద్దుల సుబ్బారాయుడు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ మేరకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆర్సీఎం చర్చి నుండి స్మశాన వాటిక వరకు రోడ్డు నిర్మించేందుకుగాను 10 లక్షల రూపాయల నిధులు ఈ ఏడాది జనవరి నెలలో మంజూరు చేయించారు. ఈ నిధులకు సంబంధించి పూర్తయిన సిమెంట్ రోడ్డు ను ఎమ్మెల్యే పరిశీలించారు. స్మశాన వాటికకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి సుబ్బరాయుడు, వెంకటయ్య,పబ్బతి రాజేష్ ఎస్సీల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. స్మశాన వాటికకు సంబంధించి కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు కూడా నిధులను మంజూరు చేయాలని సుబ్బరాయుడు ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయంలో ఆలోచించి త్వరలో కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే చెప్పారని సుబ్బారాయుడు వివరించారు.

# 14వ వార్డులో ఎస్ ఐ ఆర్ ఓటర్ పరిశీలించిన.

-పరిశీలించిన యువ నాయకులు సిద్ధార్థ నాయుడు.





ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని 14వ వార్డు కార్వాన్‌పేట్ ప్రాంతంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు సూచనల మేరకు, ఆదోని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆదేశాల ప్రకారం యువ నాయకుడు సిద్ధార్థ నాయుడు, ఆదోని పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న బి ఎల్ ఓ అధికారులతో మాట్లాడిన వారు, ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ పురోగతి, ఇంటింటి సర్వే నిర్వహణ, అర్హులైన ఓటర్ల వివరాల నమోదు, అలాగే క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి ఇంటిని సందర్శించి, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పారదర్శకంగా, నిష్పాక్షికంగా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని బిఎల్‌ఓ అధికారులకు చెప్పారు. ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను సరిచూసుకుని, అవసరమైన పత్రాలను సమర్పించి వెరిఫికేషన్ ప్రక్రియకు సహకరించాలని వారు కోరారు.

# ఎంపీ బాల శౌరిని కలసిన మల్లేష్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 30: నంద్యాల పార్లమెంట్ సభ్యులు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని వంశీని బండి ఆత్మకూరు మండలం బి కోడూరు గ్రామానికి చెందిన మల్లేష్ మంగళవారం కలిశారు. నంద్యాల పార్లమెంటు పరిధిలో జనసేన పార్టీ నిర్మాణ సారాదుల సమాచారం సేకరణ, దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నంద్యాలలో జరిగింది. బీ కోడూరు కు చెందిన మల్లేష్ ఎంపీ బాలశౌరీని కలిశారు. జనసేన పార్టీ అభివృద్ధి కోసం తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి వివరించారు. జనసేన పార్టీలో తనను మండల అధ్యక్ష పదవికి ఎంపిక చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. తనను మండలాధ్యక్ష పదవికి ఎంపిక చేస్తే రాబోవు రోజులలో జనసేన పార్టీ అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎంపీకి వివరించారు. బి.కోడూరు గ్రామానికి చెందిన సిద్దు భాష కూడా జనసేన పార్టీ శ్రీశైలం నియోజకవర్గం కమిటీ సభ్యులు శాలుభాషను కలిశారు. జనసేన పార్టీలో తనకు కూడా అవకాశం కల్పించాలని సిద్దు బాష విజ్ఞప్తి చేశారు. గత రెండు రోజులుగా పార్లమెంటు పరిధిలో అధిష్టానం నియమించిన కమిటీ సభ్యులు పదవుల కొరకు ఆసక్తిగల జనసేన నాయకులు కార్యకర్తలు నుండి దరఖాస్తులు స్వీకరించగా, మండలం నుండి ఇరువురు జనసేన కార్యకర్తలే దరఖాస్తు చేసుకోవడం విశేషం.

# రెండు గ్రామాల్లో సిమెంట్ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా




బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 30: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ, వెంగళ రెడ్డి పేట గ్రామాలలో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కడమల కాల్వ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్డు ను ప్రారంభించారు. వెంగళరెడ్డిపేట గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్డు ను కూడా ప్రారంభించారు. పల్లె పండుగ టు ద్వారా సిమెంటు రోడ్ల నిర్మాణాలు గాను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నిధులను మంజూరు చేయించారు. అంతకుముందు ఆలయాల్లో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, ఏపీవో డాక్టర్ వసుధా రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వెంకట్రాముడు,వెంగళ రెడ్డి పేట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు శ్రీనివాసులు తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి 25 వేల రూపాయలు విరాళం.


*రామాలయ నిర్మాణానికి శిల్పా రియల్ ఎస్టేట్ యజమాని గుండ్రెడ్డి రాఘవరెడ్డి రూ.25 వేల విరాళం.*



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని న్యూ అమరావతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి శిల్పా రియల్ ఎస్టేట్ యజమాని గుండ్రెడ్డి రాఘవరెడ్డి రూ. 25,000 నగదు విరాళం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన శర్మ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల రాఘవరెడ్డి ఉన్న అభిమానం, సమాజ సేవ పట్ల ఉన్న నిబద్ధతకు ఈ విరాళం నిదర్శనమని కాలనీవాసులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొనియాడారు. ఆలయ నిర్మాణానికి ఆయన అందించిన ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గుండ్రెడ్డి రాఘవరెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయనకు శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన బసవరాజు.

**మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి స్ఫూర్తితో అంతక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం**



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామం హరిజన దేవదాస్ వయసు 50 సంవత్సరాలు మంగళవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి నాయకుడు కాంట్రాక్ట్ బసవరాజ్ హరిజన దేవదాస్ పార్థదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకుడు కాంట్రాక్ట్ బసవరాజు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి స్ఫూర్తితో అంతక్రియలకు ఆర్థిక సాయం 5000 రూపాయలు అందజేశారు. హరిజన దేవదాసు వారి కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి, వైయస్సార్సీపి నాయకుడు కాంట్రాక్ట్ బసవరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కే రామరెడ్డి, గొరవ తిక్కయ్య, మస్తాన్, హనుమంతు, రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు శ్రీనివాసులు అకాల మృతి.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల జిల్లా కేంద్రంలో ఎలక్ట్రానిక్ మీడియా రంగానికి చెందిన సీనియర్ లోకల్ కేబుల్ రిపోర్టర్, అందరికీ ఆప్తుడైన కట్టెల శ్రీనివాసులు (46) తీవ్ర అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. గత నాలుగు రోజులుగా నంద్యాలలోని ఆసుపత్రిలో శాయశక్తులా వైద్యం అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. 46 ఏళ్ల చిన్న వయసులోనే ఆయన ఆరోగ్యం విషమించి కన్నుమూయడం కుటుంబ సభ్యులను, తోటి జర్నలిస్టులను తీవ్ర శోకసముద్రంలో ముంచెత్తింది. ఆయన ఆరోగ్యం కుదుటపడాలని నంద్యాలలోని విలేఖరులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు ఆరాటపడినప్పటికి ఆయన ప్రాణాలు దక్కకపోవడం మీడియా రంగాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. జర్నలిజం విలువలను కాపాడుతూ, నిబద్ధతతో వార్తలను ప్రజలకు చేరవేసిన శ్రీను అన్న మరణం నంద్యాల మీడియా రంగానికి తీరని విషాదాన్ని మిగిల్చింది. కట్టెల శ్రీనివాసులు అకాల మృతి పట్ల సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగా నాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, విలువలతో కూడిన జర్నలిజం చేసిన నిజాయితీ గల పాత్రికేయుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి శోకతప్త కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.

# హరిత విప్లవ వీరుడు పద్మశ్రీ వనజీవి రామయ్య



పల్లె వెలుగ చేతిలో విత్తనం... గుండెల్లో ఆశయం... మట్టిని నమ్ముకున్న మహోన్నత జీవితం లిలిపద్మశ్రీ వనజీవి ధరిపెల్లి రామయ్యలిలిది. బాల్యంలో తన ఉపాధ్యాయుడు లిలిమల్లేశంలిలి చెప్పిన లి"మొక్కల పెంపకం లాభాలు"లి అనే పాఠం ఆయన మనసుపై చెరగని ముద్ర వేసింది. ఆ స్ఫూర్తితో జీవితాన్నంతా పర్యావరణ పరిరక్షణకే అంకితం చేశారు. సైకిల్‌పై గ్రామాలు, అడవులు తిరుగుతూ మొక్కలు నాటిన హరిత విప్లవ యోధుడు రామయ్య. సైకిల్ హ్యాండిల్‌కు వేలాడే పచ్చని విత్తనాల సంచీ ఢిల్లీ పీఠాన్నే కదిలించిన హరిత విప్లవ పతాకంగా నిలిచింది. ధరణికి పచ్చని కోట కట్టాలనే లక్ష్యంతో జేబు నిండా విత్తనాలు పెట్టుకుని ప్రకృతి సంరక్షణ కోసం నిరంతరం శ్రమించారు. నువ్వు నడిచిన దారులన్నీ నేడు పచ్చని వనాలుగా మారాయి. ఎండమావులా మారుతున్న సమాజానికి నువ్వు చల్లని నీడవయ్యావు. పదవుల కోసం కాదు... పర్యావరణం కోసం జీవించావు. "చేతికి మట్టి అంటితేనే ముద్ద నోటికి చేరుతుంది... మొక్కకు నీరు పోస్తేనే మనిషికి ఊపిరి అందుతుంది"లి అనే నీ సందేశం తరతరాలకు స్ఫూర్తిగా నిలిచింది. ఎండలో నడిచినా నీ అడుగులు ఆగలేదు. ఎన్ని విమర్శలు వచ్చినా నీ సంకల్పం మారలేదు. కోట్లాది మొక్కలను నాటి ప్రకృతికి ప్రాణం పోసిన నీ చేతులకు మా వందనాలు.ప్రతి మొక్కలో నీ ప్రాణాన్ని చూశావు. భావితరాలకు జీవనాధారం అందించావు. నువ్వు నాటిన కోట్లాది వృక్షాల రూపంలో నీవు శాశ్వతంగా జీవిస్తూనే ఉంటావు. నీ పచ్చటి సంతకానికి ప్రకృతే సాక్ష్యం. లిలిపద్మశ్రీలిలి పురస్కారం నీ నిరాడంబర సేవకు దాసోహమైంది. నువ్వు నాటిన ప్రతి వృక్షం నీ కీర్తిని గానం చేస్తూనే ఉంటుంది. శ్వాస ఉన్నంతవరకు వనమే నీ ప్రపంచం. నువ్వు చూపిన బాటలో నడవడం మా బాధ్యత. భావితరాలకు ఆక్సిజన్ అందించిన అమృతమూర్తివి నీవు. ఈ నేల గర్వించే అపూర్వ పర్యావరణ యోధుడివి. "వృక్షో రక్షతి రక్షితః"లిలి అనే సందేశాన్ని జీవితాంతం ఆచరించిన హరిత కిరీటమే నీ నిజమైన గుర్తింపు. నీవు అందుకున్న పురస్కారాలు నీ సేవకు నిదర్శనం: సేవా అవార్డు (1995) వనమిత్ర పురస్కారం (2005) నేషనల్ ఇన్నోవేషన్ అవార్డు (2015) పద్మశ్రీ (2017) గౌరవ డాక్టరేట్ మూడు ఎకరాల సొంత భూమిని సైతం అమ్మి విత్తనాలు కొనుగోలు చేసిన మహా త్యాగశీలివి. ఢిల్లీలో రాష్ట్రపతి భవన్‌లో పద్మశ్రీ పురస్కారం అందుకున్న వేళ, కోట్లాది వృక్షాల శ్వాస నీ గుండెల్లో ప్రతిధ్వనించింది. గౌరవ డాక్టరేట్ అందుకున్నా, మట్టి వాసనే నీ శ్వాసగా మార్చుకున్న నిరాడంబర మహనీయుడివి. నిజమైన పద్మశ్రీవి నువ్వు... ఈ నేలకెన్నడూ చెరగని పచ్చని నిధివి. ఓ వనజీవి రామయ్య! నీ జయంతి సందర్భంగా ఇవే మా అక్షర నివాళులు. ప్రకృతిని రక్షిద్దాం... పచ్చని అడవులను పెంచుదాం... ప్రజా ప్రగతికి హరితహారం అందిద్దాం. లిలిలి(జూలై 1 -- పద్మశ్రీ వనజీవి ధరిపెల్లి రామయ్య జయంతి సందర్భంగా నివాళిగా)లిలిలి లి-- నేదునూరి కనకయ్యలి అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం మాజీ ఎన్ఎస్ఎస్ అధికారి, మాజీ కరెస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య లా కాలేజీ, కరీంనగర్.

# నంద్యాలలో ఘనంగా మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు

## జనాబ్ సయ్యద్ అసదుల్లా హుస్సేన్ గారి పదవీ విరమణ సభ.

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.**








పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాలలోని కాదరాబాద్ నర్సింగరావు స్మారక పురపాలక ఉన్నత పాఠశాల (పెద్ద మున్సిపల్ హైస్కూల్) ప్రాంగణంలో ఈరోజు ప్రధానోపాధ్యాయులు జనాబ్ సయ్యద్ అసదుల్లా హుస్సేన్ పదవీ విరమణ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ పూర్వ విద్యార్థి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జనాబ్ సయ్యద్ అసదుల్లా హుస్సేన్ సుదీర్ఘకాలం పాటు ఎంతో అంకితభావంతో, నిష్కల్మషమైన సేవలందించారని అన్నారు . విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉర్దూ డిఐ అస్మద్దీన్ , పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, మరియు అనేక మంది విద్యార్థులు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని రిటైర్ అవుతున్న ప్రధానోపాధ్యాయులకు వీడ్కోలు పలికారు.

# పోలీసు శాఖలో సుమారు 04 దశాబ్దాల పాటు

# సేవలు అందించడం అభినందనీయం..

- **శేష జీవితం మంచి ఆరోగ్యంతో,కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపండి**
- **జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్.**







పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. సుదీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పదవి వీరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ తెలిపారు. నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న 04 సబ్ ఇన్స్పెక్టర్లు మరియు 04 హెడ్ కానిస్టేబుల్ లకు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు పదవీ విరమణ సన్మానం కార్యక్రమం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నేడు పదవి విరమణ చేస్తున్న 08 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ జ్ఞాపికతో పాటు శాలువా మరియు పూలమాలతో సత్కరించడం జరిగింది.

**పదవీ విరమణ చేయుచున్న వారి వివరాలు**

సబ్ ఇన్స్పెక్టర్లు పి.గోపాల్, కె .నజీర్ హుస్సేన్ ,షేక్. హుస్సేన్ భాష, పి.రంగయ్య. హెడ్ కానిస్టేబుల్లు పి.షేక్షావలి, ఎం.తమ్మిరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు,్డి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ మాట్లాడుతూ... ఇది ఒక ప్రత్యేకమైన సందర్భం. మనందరికీ ఈరోజు చాలా చాలా ప్రత్యేకమైనది. ముఖ్యంగా ఇక్కడ వచ్చిన పోలీసు కుటుంబాల వారందరికీ, నా తరుపు నుండి జిల్లా పోలీసు విభాగం తరుపున మీ అందరికీ స్వాగతం తెలిపారు. ఈరోజు రిటైర్ అవుతున్న పోలీసు అదికారులకు మరియు సిబ్బందికి నా శుభాకాంక్షలు.ఇది మీ జీవితానికి మరొక ప్రారంభం.మీ శేష జీవితం ఆనందమతో గడపాలని కోరుకుంటున్నాను. మీరు సుదీర్ఘకాలం అనగా సుమారు 37 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వరకు పోలీస్ శాఖకు సేవలందించడం ఎంతో అభినందనీయం అన్నారు. పోలీస్ ఉద్యోగం చేయడం అంత సులభమైన పని కాదని, సమాజం పట్ల బాధ్యతతో పనిచేయడం ఎంతో కష్టతరమైన విషయమని,"పోలీస్ ఉద్యోగం బయటకు చాలా గొప్పగా, గ్లోరిఫైడ్‌గా కనిపిస్తుంది, కానీ వాస్తవంలో దీని బాధ్యతలు ఎంతో క్లిష్టమైనవి. ఖాకీ దుస్తులు ధరించినప్పుడు ప్రజల నుండి లభించే గౌరవం చాలా గొప్పది. ఆ గౌరవాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించడం అనేది ఎంతో కష్టమైనదన్నారు. దాదాపు 40 ఏళ్ల పాటు ఎంతో కష్టపడి, చిత్తశుద్ధితో పోలీస్ విభాగంలో సేవలందించిన అధికారులను ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా అభినందించారు."పోలీస్ శాఖకు మీరు అందించిన సేవలు వాస్తవానికి సమాజానికి అందించిన సేవలే. మీ నిబద్ధతకు పోలీస్ శాఖ మాత్రమే కాదు, యావత్ సమాజం రుణపడి ఉంటుంది," అని వారు తెలిపారు.

***మరోసారి మీకు మంచి ఆరోగ్యం ఉండాలని కోరుకుంటున్నాను. ఇప్పుడు మీరు ఖాళీగా ఉన్నప్పుడు మీ ఆరోగ్యం గురించి మీరు జాగ్రత్త వహించాలి. అలాగే అదే సమయంలో మీ ఖాళీ సమయాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలి.మీ సమయాన్ని వృథా చేయకుండా మీ కుటుంబంతో గడపాలని ఆకాంక్షించారు.***

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్. ఖాదర్ భాషా మాట్లాడుతూ... పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో సహజమైన ప్రక్రియ అని, రిటైర్మెంట్ తర్వాత తమకు లభించే సమయాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని సూచించారు.

***పదవీ విరమణ పొందిన సిబ్బందికి రావాల్సిన పెన్షన్, గ్రాడ్యుటీ, భవిష్యనిధి (జిపిఎస్) మరియు లీవ్ ఎన్ క్యాష్ మెంట్ వంటి అన్ని ప్రయోజనాలను త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.***

రిటైర్మెంట్ తర్వాత కూడా నిత్యం ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉంటూ శారీరకంగా, మానసికంగా ఉత్సాహంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.రిటైర్మెంట్ సంబంధిత పత్రాల్లో ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఉన్నట్లయితే, సిబ్బంది నేరుగా ఎస్పీ ని కానీ నన్ను గాని సంప్రదించవచ్చని స్పష్టం చేశారు.

***ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్. ఖాదర్ భాషా , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి ,పరిపాలన విభాగం అధికారులు వీరన్న , ఖాదర్ భాషా , జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి నాయక్ పాల్గొన్నారు.***

## రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము కి సాదర స్వాగతం పలికిన గాజువాక ఎమ్మెల్యే పల్లా



విశాఖపట్నం, జూన్ 30 (పల్లె వెలుగు దినపత్రిక): భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఈరోజు విశాఖపట్నానికి విచ్చేశారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం నిర్వహించనున్న తొలి స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఆమె ఇక్కడికి చేరుకున్నారు.రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో ఐఎన్ఎస్ డేగ నావికాదళ విమానాశ్రయానికి చేరుకోగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని, రాష్ట్రపతికి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ' యొక్క తొలి స్నాతకోత్సవం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనుంది. గిరిజన విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే లక్ష్యంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొనడం విద్యార్థులలో, విద్యావేత్తలలో నూతన ఉత్సాహాన్ని నింపుతోంది. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో విశాఖపట్నంలో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. స్నాతకోత్సవ వేదిక వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విశ్వవిద్యాలయ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు మరియు విశ్వవిద్యాలయ ప్రతినిధులు పాల్గొననున్నారు.

## ప్రభుత్వానికి - ప్రజలకు వారధిగా జనసేన
## మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు

చింతపల్లి, జూన్ 30(పల్లె వెలుగు దినపత్రిక):అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఉన్నత విద్యావంతుడైన బుజ్జిబాబు, నా జీవితం ప్రజలకే అంకితం' అన్న నినాదంతో నిబద్ధత కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందారు.2014లో జనసేన ఆవిర్భావం నుండి పార్టీపై ఉన్న మక్కువతో, కార్యకర్తగా ప్రస్థానం మొదలుపెట్టి, నేడు మండల అధ్యక్షునిగా ఎదిగారు. ఎన్నో రాజకీయ ఒత్తిళ్లను అధిగమిస్తూ, నీతి, నిజాయితీలతో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయం. కూటమి పార్టీల నేతలతో సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ముందుంటున్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజనుడికి అందేలా చూడటంలో బుజ్జిబాబు వారధిగా పనిచేస్తున్నారు. మారుమూల గ్రామాల్లో సైతం ప్రజా సమస్యలను గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు. ముఖ్యంగా సమస్య ఏదైనా వెంటనే స్పందించే ఆయన తత్వం, అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం మండల ప్రజల్లో ఆయనపై మంచి ఆదరణను పెంచింది.ఇటీవల పార్టీలో కొందరు నేతలు అసంతృప్తితో వ్యాఖ్యలు చేసినప్పుడు, బుజ్జిబాబు స్పందించిన తీరు ఆయనలోని నాయకత్వ పటిమను చాటిచెప్పింది. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని, పార్టీ సిద్ధాంతాలే ప్రాధాన్యమని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కష్టపడి పనిచేసే వారిని అధిష్టానం ఖచ్చితంగా గుర్తిస్తుందని ఆయన ధైర్యం చెప్పారు. నిజాయితీ కలిగిన బుజ్జిబాబు వంటి నాయకులు మరెన్నో ప్రజాసేవలు అందించాలని, మండల అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకం కావాలని స్థానికులు కోరుకుంటున్నారు.



## నాలుగేళ్ల పరారీకి తెర.. గంజాయి స్మగ్లర్ 'గబ్బర్ సింగ్' అరెస్ట్



అనకాపల్లి, జూన్ 30 (పల్లె వెలుగు దినపత్రిక): అనకాపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులకు మరో పెద్ద విజయం దక్కింది. సుమారు నాలుగేళ్లుగా పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ గంజాయి స్మగ్లర్, కేసులో ప్రధాన నిందితుడు (ఊ4) 'గబ్బర్ సింగ్'ను రోలుగుంట పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు.అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, పరారీలో ఉన్న నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో, కొత్తకోట సీఐ జి. కోటేశ్వరరావు పర్యవేక్షణలో రోలుగుంట సబ్ ఇన్‌స్పెక్టర్ పి. రామకృష్ణారావు మరియు వారి సిబ్బంది నిందితుడి కదలికలపై నిఘా ఉంచారు. ఖచ్చితమైన సమాచారంతో కూంబింగ్ నిర్వహించిన పోలీసులు, నిందితుడిని చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.
అరెస్ట్ అయిన నిందితుడిని అల్లూరి సీతారామరాజు జిల్లా, జి.మాడుగుల మండలం, గెమ్మిలి పంచాయతీ జి.పెదబయలు గ్రామానికి చెందిన కొర్రా ప్రసాద్ అలియాస్ గబ్బర్ అలియాస్ గబ్బర్ సింగ్ (46)గా పోలీసులు గుర్తించారు. ఇతను గిరిజన తెగకు (ఊ+) చెందిన వ్యక్తిగా తేలింది.2022లో రోలుగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 155/2022, సెక్షన్ 20(ఎ)(అఅ)(జ) చీఞూ చట్టం కింద ఇతను నాలుగో నిందితుడిగా (ఊ4) ఉన్నాడు. అప్పటి నుండి ఇతను పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటూ వస్తున్నాడు. ఎట్టకేలకు నిందితుడిని పట్టుకోవడంతో గంజాయి అక్రమ రవాణా నెట్‌వర్క్‌పై మరింత పట్టు సాధించినట్లయిందని స్థానిక పోలీసులు తెలిపారు.?ఈ అరెస్ట్‌తో గంజాయి అక్రమ రవాణాదారుల్లో కలకలం రేగింది. జిల్లాలో ఇలాంటి అసాంఘిక శక్తులపై తమ పోరాటం కొనసాగుతుందని, ఎవరైనా చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీస్ యంత్రాంగం హెచ్చరించింది.

## జగ్గంపేటలో ఘనంగా మెగా జాబ్ మేళా, పలువురికి ఉద్యోగ అవకాశాలు



జగ్గంపేట, జూన్ 30 (పల్లె వెలుగు దినపత్రిక) :- కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మెగా జాబ్ మేళా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ మేళాలో టెక్ మహీంద్రా, టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్ కాన్, రాయల్ ఎంఫిల్డ్, అపోలో ఫార్మసీ సహా 16 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. మేళాకు 170 మంది యువత హాజరుకాగా, 78 మంది అభ్యర్థులను కంపెనీలు నేరుగా ఉద్యోగాలకు ఎంపిక చేశాయి. మరో 59 మందిని షార్ట్ లిస్ట్ చేశారు. ఎంపికైన వారికి విద్యార్హతను బట్టి నెలకు రూ.12,000 నుండి రూ.35,000 వరకు వేతనం లభించనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, యువత చిన్న ఉద్యోగమైనా చేరి అనుభవం సంపాదించాలని, కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. నక్కపల్లిలో రాబోయే పారిశ్రామిక వాడలో జగ్గంపేట నిరుద్యోగులకు ఎక్కువ కోటా కల్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. చెన్నారావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. గోపికృష్ణ, మండల టీడీపీ అధ్యక్షులు జీను మణిబాబు, సొసైటీ డైరెక్టర్ నండ్ల చిరంజీవి, సత్తి సదాశివరెడ్డి, జగ్గంపేట నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఆఫీస్ స్టాఫ్ భోదిరెడ్డి చక్రి, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు

## మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, జూన్ 30 పల్లె వెలుగు , దినపత్రిక) :- నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. స్థానిక 6వ డివిజన్ అన్నపూర్ణమ్మపేటలోని పెద్ద వీధి, రామాలయం వెనుక ప్రాంతంలో రూ.16 లక్షల వ్యయంతో చేపట్టనున్న 300 ఎం.ఎం. సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ డ్రెయిన్ల నిర్మాణం పూర్తయితే వర్షపునీరు, మురుగునీరు సాఫీగా పారిపోయి స్థానికులు ఎదుర్కొంటున్న నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వినతులను పరిశీలించి, అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. డ్రెయిన్ల నిర్మాణాన్ని నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నగర అభివృద్ధిలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, వార్డు ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ప్రతి పాఠశాల నందు మధ్యాహ్న భోజన పథకం



పిఠాపురం,జూన్ 30(పల్లె వెలుగు దినపత్రిక)పిఠాపురం పట్టణ జనసేన పార్టీ ఇంచార్జ్ డా చిక్కాల వరలక్ష్మి.పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణ జనసేన పార్టీ ఇంచార్జ్ డా చిక్కాల వరలక్ష్మి అధ్యక్షతన ప్రతి పాఠశాల నందు మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఎలా అందుతుందో అడిగి తెలుసుకున్నారు.పిఠాపురం పట్టణ జనసేన పార్టీ ఇంచార్జ్ డా చిక్కాల వరలక్ష్మి అధ్యక్షతన శ్రీ బాదం మాధవరావు స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకం అయినా డొక్కా సీతమ్మ మిడ్ డే మీల్స్ పథకాన్ని ప్రతి స్కూల్ నందు పర్యవేక్షించడం జరుగుతుందని ఈరోజు శ్రీ బాదం మాధవ రావు స్కూల్ లో విద్యార్థులు అడిగి ఎలా ఉందో చూడడం జరిగిందన్నారు. విద్యార్థులకు మానసిక ఎదుగుదలకు ఒత్తిడి లేకుండా చదువుకోవడానికి కొన్ని సలహాలు కూడా అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ,విద్య కమిటీ స్కూల్ చైర్మన్ విజయలక్ష్మి,స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్యాంబాబు, జనసేన నాయకులు మరియు వార్డు ఇన్చార్జిలు సూరంపూడి లక్ష్మీపతి, వనం వీరబాబు ,పోలిశెట్టి చంద్రశేఖర్, గాది కోటేశ్వరరావు, బల్ల వంశీ , యోగా ట్రైనర్ సత్యా ప్రియ,స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు



అనకాపల్లి, జూన్ 30(పల్లె వెలుగు దినపత్రిక): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు, రాష్ట్ర పండుగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలోని శ్రీ నూకాంబిక అమ్మవారిని మంగళవారం జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా పరిశీలకులు, మాజీ శాసనసభ్యులు పెండెం దొరబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర సుభిక్షం కోసం ప్రార్థించారు. వేద పండితుల ఆశీర్వచనం.. ఘనంగా సత్కారం ఆలయానికి చేరుకున్న పెండెం దొరబాబుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆలయ మండపంలో వేద పండితులు ఆయనకు వేద మంత్రోచ్ఛా రణలతో ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు) మరియు సహాయ కమిషనర్ యాళ్ళ శ్రీధర్ ఆయనను ఘనంగా సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుదుచ్చేరి పర్యాటక అభివృద్ధిపై ఢిల్లీలో మంత్రి మల్లాడి కృష్ణారావు కీలక భేటీలు



న్యూఢిల్లీ, జూన్ 30 (పల్లె వెలుగు , దినపత్రిక) :- పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి ఆదేశాల మేరకు యానాం ఎమ్మెల్యే మరియు పుదుచ్చేరి సీనియర్ మంత్రి మల్లాడి కృష్ణారావు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పుదుచ్చేరితో పాటు కారైకాల్, మాహె మరియు యానాం ప్రాంతాలలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టవలసిన ప్రాజెక్టులపై చర్చించారు. కేంద్ర పర్యాటక శాఖ సీనియర్ కార్యదర్శి సుమన్ భల్లాతో సమావేశమైన మంత్రి మల్లాడి కృష్ణారావు, యానాంలో వాటర్ స్పోర్ట్స్ ప్రాజెక్టులు, ఫ్రాన్సుతిప్ప ప్రాంతంలో పర్యాటక మౌలిక సదుపాయాల కల్పన మరియు యానాం పరిధిలోని అన్ని పార్కుల సమగ్ర అభివృద్ధి గురించి వివరించారు. పర్యాటక రంగంలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనలను ఆయన ముందుంచారు. ఈ భేటీలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి, ఆగస్టు నెలలో మరో విడత సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర సహకారంతో ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు

## కన్నతండ్రికి అంత్యక్రియలు నిర్వహించి ఆదర్శంగా నిలిచిన కుమార్తెలు



కాట్రేనికోన, జూన్ 30 (పల్లె వెలుగు , దినపత్రిక) :- మండల కేంద్రమైన కాట్రేనికోన కు చెందిన కోలా మావుళ్ళు (55) అనారోగ్యంతో మృతి చెందారు. మృతునికి భార్య మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కోలా మావుళ్ళుకు కుమారులు లేకపోవడంతో, తండ్రిపై ఉన్న అమితమైన ప్రేమాభిమానాలతో పెద్ద కుమార్తె స్వయంగా తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. కుమారులు లేని లోటును భర్తీ చేస్తూ, తండ్రి పట్ల తనకున్న బాధ్యతను, ప్రేమను చాటుకున్న ఆమె తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. ఆడపిల్ల తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన దృశ్యం అక్కడ ఉన్న వారిని భావోద్వేగానికి గురిచేసింది. కోలా మావుళ్ళు మృతి పట్ల పలువురు బంధువులు, కుటుంబ సభ్యులు మరియు స్థానికులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుమార్తె ప్రదర్శించిన ఈ గొప్ప మనసుపై పలువురు ప్రశంసలు కురిపించారు

# నంద్యాల జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం.



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




నంద్యాల జిల్లా కేంద్రంలోని "వందేమాతరం సమావేశ మందిరం"లో బాలల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అమలుపై వివిధ ప్రభుత్వ శాఖల ( లైన్ డిపార్ట్మెంట్) అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్/ వేటకూరి సూర్యనారాయణ రాజు తో పాటు కమిషన్ సభ్యులు చల్ల మధుసూదన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, , ఐసీడీఎస్, పోలీస్, లేబర్, ఎడ్యుకేషన్ తదితర శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

*ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో అధికారుల పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు.. బాలలపై జరిగే అన్యాయాలు, పోక్సో ( పి ఓ సి ఎస్ ఓ) కేసులు, జేజే యాక్ట్ కేసులకు సంబంధించి పోలీస్, ఐసీడీఎస్, లేబర్, ఎడ్యుకేషన్ శాఖల వద్ద ఉన్న సమాచారంలో (డేటా) వ్యత్యాసాలు ఉండకుండా చూసుకోవాలన్నారు.. కేసు నమోదైన 60 రోజుల్లో చార్జ్‌షీట్ ఫైల్ అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి..గ్రామ, వార్డు స్థాయి కమిటీల బలోపేతం కావాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 0 నుండి 18 సంవత్సరాల పిల్లల కోసం ప్రవేశపెట్టిన పథకాలు క్షేత్రస్థాయిలో అందరికి చేరాలన్నారు.*

ఇందుకోసం ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డులో "బాలల రక్షణ కమిటీలను" క్రియాశీలకంగా పనిచేయాలన్నారు..బాల్య వివాహాలు, డ్రాపౌట్ల నివారణ కొరకు గ్రామ స్థాయి కమిటీలు నిరంతరం నిఘా ఉంచి, బాల్య వివాహాలను అరికట్టాలి. బడి మానేసిన పిల్లలను ( స్కూల్ డ్రాప్ అవుట్స్) గుర్తించి, వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా స్థానిక పరిపాలనా వ్యవస్థ బాధ్యత తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

బాలల స్నేహపూర్వక జిల్లాగా నంద్యాల జిల్లాను రాష్ట్రంలోనే "చైల్డ్ ఫ్రెండ్లీ ( చైల్డ్ ఫ్రెండ్లీ) జిల్లా"గా మార్చడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని, పిల్లలను దేవుడితో సమానంగా భావించి కేవలం ఉద్యోగ బాధ్యతగానే కాకుండా సామాజిక దృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు..ప్రతి 3 నెలలకు ఒకసారి సమీక్షలు నిర్వహించాలన్నారు.. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా అధికారులతో క్షేత్రస్థాయి సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రగతిని పర్యవేక్షిస్తామని చైర్మన్ తెలిపారు.

*ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పై స్థాయిలో జరిగే సైద్ధాంతిక చర్చలకు, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే వాస్తవ పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు..బాల్య వివాహాల నిర్మూలన సమాచారం రాగానే ఉదయం సమయంలో ఒక బాల్య వివాహాన్ని ఆపినప్పటికీ, కొన్నిసార్లు కుటుంబ సభ్యులు అధికారులను తప్పుదోవ పట్టించి, రాత్రి (10:30 లేదా 11:00 గంటల సమయంలో) జిల్లా దాటి వెళ్లి రహస్యంగా వివాహాలు జరిపిస్తున్నట్లు తెలిపారు..ఇటువంటి ఉల్లంఘనలపై శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, అవసరమైతే ఎఫ్.ఐ.ఆర్ (ఫైర్) నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని ప్రజలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశామని కలెక్టర్ వివరించారు..బాలికకు వివాహం జరగాలంటే కచ్చితంగా 18 ఏళ్లు నిండి ఉండాలనే నిబంధనను శాఖ కఠినంగా అమలు చేస్తోందన్నారు..విద్యా సాధికారతతో బాలికలు కనీసం డిగ్రీ అర్హత సాధించేలా, చిన్న వయస్సు నుండే వారికి తగిన అవగాహన కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేక ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.*

---

# విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన పోలీసు అధికారులకు ఘన సన్మానం.

**పదవి విరమణ పొందిన 13 మంది పోలీసు అధికారులను శాలువా, జ్ఞాపికతో సత్కరించిన.**
**కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా.**




పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూలు జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం నిజాయితీతో, అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికా రులను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో మంగళవారం కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ఘనంగా సన్మా నించారు. పదవీ విరమణ పొందిన 13 మంది పోలీసు అధికారులను శాలువా పూలమాలతో సన్మానిం చి జ్ఞాపికను అందజేసి వారి సేవ లను కొనియాడారు. వారి కుటుం బ సభ్యులకు అభినందనలు తెలి యజేస్తూ, పదవీ విరమణ అనంత రం కుటుంబ సభ్యులతో ఆనందం గా, ఆరోగ్యంగా,సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అడి షనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ పోలీసు శాఖ తో తమ అనుబంధం ఎల్లప్పుడూ కొనసాగుతుందని, పదవీ విరమ ణ తర్వాత కూడా ఏవైనా సమస్య లు ఎదురైతే ఎలాంటి సంకోచం లేకుండా నేరుగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సంప్రదించవచ్చని హామీ ఇచ్చారు.పదవీ విరమణ పొందిన అధికారులు/సిబ్బంది వివరాలు: 1)ఎస్ఐ రమణరావు -- పీసీఆర్, కర్నూలు 2)ఎస్ఐ ఎర్రన్న -- ఎమ్మిగనూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్. 3)ఎస్ఐ ఖాదర్ వలి – పీసీఆర్, కర్నూలు. 4)ఎస్ఐ అంజినప్ప -- కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ . 5) ఎస్ఐ కె. గోపాల్ -- పీసీఆర్, ఆదోని. 6) ఎస్ఐ కరీం బాషా – – కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్. 7) ఏఎస్ఐ సోమశేఖర్ -- కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్. 8) ఏఎస్ఐ యు . ఎం. శ్రీనివాసులు -- ఎమ్మిగనూరు టౌన్ పోలీస్ స్టేషన్. 9) ఏఎస్ఐ ఎం. శ్రీనివాసులు -- ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ 10) డబ్ల్యూఏఎస్ఐ దేవకృపమ్మ -- కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్. 11) ఏఎస్ఐ జి. శ్రీనివాసులు -- ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్. 12) ఏఆర్ఎస్ఐ యేసురత్నం -- డీఏఆర్, కర్నూలు 13) హెడ్ కానిస్టేబుల్ హనుమంతు -- ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్. ఈ కార్యక్రమంలో ఎ ఆర్ అడిష నల్ ఎస్పీ కృష్ణ మోహన్, హోంగా ర్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ ఐ నారా యణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, ఎస్సైలు , ఎఎస్సై మరియు పదవీ విరమణ పొందిన పోలీసు అధికా రుల కుటుంబ సభ్యులు పాల్గొన్నా రు.

## పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

అనకాపల్లి,జూన్ 30(పల్లెవెలుగు దినపత్రిక):



పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు అత్యంత క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి, ప్రజా సేవలో తమకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న ఏడుగురు పోలీసు అధికారులకు అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది. జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోనిర్వహించిన ఈ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం భావోద్వేగాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎల్. మోహన రావు ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందుతున్న అధికారులను శాలువాలతో ఘనంగాసత్కరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎల్. మోహన రావు మాట్లాడుతూ,పోలీసు వృత్తి ఎంతో కష్టతరమైనది, బాధ్యత తో కూడుకున్నది. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఎటువంటి ఆశకు లొంగకుండా, ప్రజల భద్రత కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం మీరు అందించిన సేవలు అభినందనీయం. దశాబ్దాల పాటు మీరు చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం. పదవీ విరమణ తర్వాత మీరు మీ కుటుంబంతో కలిసి ఆరోగ్యంగా, సంతోషంగా గడపాలని ఆకాంక్షిస్తు న్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేసిన ఏడుగురు పోలీస్ అధికారుల సేవలను సహచర అధికారులు కొనియాడారు. వీడ్కోలు అందుకున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి: వి. వెంకటరమణ ఎస్ఐ (కమ్యూనికేషన్స్),పి.వెంకటేశ్వరరావు ఏఎస్ఐ (నాతవరం పి.ఎస్), పి. కేశవరావు -- ఏఎస్ఐ (వి.మాడుగుల పి.ఎస్), బి. అప్పారావు -- ఏఎస్ఐ (కొత్తకోట పి.ఎస్),పి. కొండల రావు హెచ్.సీ (నర్సీపట్నం టౌన్ పి.ఎస్), ఆర్. రాఘవులు -- హెచ్.సీ (జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్),హెచ్. టి. నాయుడు -- హెచ్.సీ (జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్) జ్ఞాపకాలతో ఆత్మీయ వీడ్కోలు తమ సుదీర్ఘ వృత్తి ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు భావోఉద్వేగానికి లోనయ్యారు. పోలీసు శాఖలో తాము చేసిన కృషిని గుర్తించి, ఇలాంటి ఆత్మీయ వీడ్కోలు సభను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని వారు పేర్కొన్నారు.తమ విధి నిర్వహణలో సహకరించిన తోటి సిబ్బందికి, ఉన్నతాధి కారులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు మరియు పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పోలీసు బ్యాండ్ వాయిద్యాల నడుమ, ఘనంగా వీడ్కోలు పలికిన ఈ దృశ్యాలు అందరినీ కట్టిపడేశాయి.

---

## ఎలాంటి కష్టం వచ్చినా ప్రభుత్వం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన - ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**





ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 30 పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ మరోసారి తన సేవా దృక్పథాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చాటి చెప్పారు. మంగళవారం ఆమె తన కార్యాలయంలోముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.36,00,530 విలువైన చెక్కులను అర్హులైన బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఊరటనిస్తోందని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం అర్హులందరికీ చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రభుత్వం, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గుండా మనీ తదితరులు పాల్గొన్నారు.

## కడప నగరం కాగితాల పంట దగ్గర ఎమ్మెల్యే మాధవరెడ్డి.

# డ్రైనేజ్ పనులకు ప్రారంభోత్సవం...



పల్లె వెలుగు ప్రతినిధి, జూన్ 30, కడప జిల్లా. ఎన్నో సంవత్సరంలకు ఎదురుచూస్తున్నటువంటి ప్రజలకు గత ప్రభుత్వంలో పాలకులు చేసినటువంటి నిర్వాకం. ప్రజలకు ఎటువంటి మేలు చేయకపోగా. ఇంకా ఎమ్మెల్యేలు గానీ ఎంపీలు గాని ఎవరు కూడా ప్రజా సమస్యల మీద స్పందించలేదు. నేను ప్రతి సోమవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నాను. అందరూ కూడా వచ్చి వారి వారి సమస్యలను విన్నవిస్తున్నారు. ఇప్పుడు సంబందిత సంబంధిత అధికారులకు చెప్పడం ఫోన్ ద్వారా వారి ప్రజల యొక్క సమస్యలను అప్పటికప్పుడు తీర్చడం చేస్తున్నాను. త్వరలోనే మరొక డ్రైనేజీ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి, శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com